రష్యన్ ఫెడరేషన్ అధ్యక్షుడితో మాట్లాడిన ప్రధాని

28 ఆగష్టు 2023

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు రష్యన్ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ వ్లాదిమిర్ పుతిన్ తో టెలిఫోన్ లో సంభాషించారు.

ద్వైపాక్షిక సహకారానికి సంబంధించిన పలు అంశాలపై పురోగతిని సమీక్షించిన ఇరువురు నేతలు ఇటీవల జోహన్నెస్ బర్గ్ లో ముగిసిన బ్రిక్స్ సదస్సుతో సహా పరస్పర ఆందోళన కలిగించే ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై అభిప్రాయాలను పంచుకున్నారు.

2023 సెప్టెంబర్ 9-10 తేదీల్లో న్యూఢిల్లీలో జరిగే జీ20 శిఖరాగ్ర సదస్సుకు తాను హాజరు కాలేనని, రష్యా తరఫున రష్యా ఫెడరేషన్ విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ హాజరవుతారని పుతిన్ తెలియజేశారు.

రష్యా నిర్ణయం పట్ల ఒక అవగాహనను వ్యక్తం చేస్తూనే, భారతదేశం యొక్క జి 20 ప్రెసిడెన్సీ కింద అన్ని కార్యక్రమాలకు రష్యా స్థిరమైన మద్దతు ఇచ్చినందుకు అధ్యక్షుడు పుతిన్ కు ప్రధాన మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

ఇరువురు నేతలు టచ్ లో ఉండేందుకు అంగీకరించారు.

న్యూ ఢిల్లీ
28 ఆగష్టు 2023